www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 248 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 27,గురువారం,నవంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 248 | Rangareddy | Editor : Yela.Purushotham | 27 ,Thursday,November,2025 | Pages : 4 +4 | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## తాండూర్‌లో నూతన వ్యాపార భవన పూజల్లో పాల్గొన్న

- ఆర్బిఓఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 26:::వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణానికి చెందిన రాజు గౌడ్, సుమిత్ గౌడ్ ల నూతన వ్యాపార భవన పూజ కార్యక్రమాలలో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వచనలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జుబేర్ లాల, వికాస్, అడ్వకేట్ గోపాల్, బీదర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రి పదవి నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని తప్పించాలి

- పద్మశాలి యువజన విభాగం యాదాద్రి జిల్లా అధ్యక్షుడు దోర్నాల గజేందర్ నేత



చౌటుప్పల్ నవంబర్ 26 (నగర నిజం) :నల్గొండ డిసిసి అధ్యక్ష పదవి నుంచి పున్న కైలాస్ ని తొలగించడం కాదు రాష్ట్ర క్యాబినెట్ నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని తప్పించాలని పద్మశాలి యువజన విభాగం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దోర్నాల గజేందర్ నేత డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమంలో ఓయూ విద్యార్థి ఉద్యమ జేఏసీ ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించి విద్యార్థి జేఏసీ అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ బలోపేతనికి శక్తివంచన లేకుండా కృషి చేస్తూ మునుగోడు టికెట్టు ఆశించినప్పటికీ, రాకపోయి నప్పటికీ నిరాశ చెందకుండా పార్టీ నిర్ణయం కట్టుబడి పని చేస్తున్న వ్యక్తి పున్న కైలాష్ నేత.ఐదుసార్లు నల్గొండ ఎమ్మెల్యేగా రెండుసార్లు మంత్రిగా పదవులు అనుభవించి ఒక బీసీ పద్మశాలి చేనేత సామాజిక వర్గానికి చెందినటువంటి వ్యక్తికి డిసిసి అధ్యక్ష పదవి వస్తే ఓర్వలేక మాట్లాడడం ఆయన స్థాయికి తగదని పీసీసీ అధ్యక్షుని అవమానం చేసి స్థాయిలో ఈరోజు ముఖ్యమంత్రికి ఏఐసీసీ నాయకులకు ఫిర్యాదు చేయడం ఎంతవరకు సమంజసం అని పిసిసి అధ్యక్షుడు బిసి అయినందు ఆయనకు ఫిర్యాదు చేయకుండా ఆయనను కూడా అవమానించినట్లే అవుతుందని పిసిసి అధ్యక్షుడు తో పాటు చేనేత సామాజిక వర్గానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బిషారత్తుగా క్షమాపణ చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా ఆలస్యం చేయకుండా తక్షణమే ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా చేనేత సామాజిక వర్గానికి చెందిన ప్రజలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిష్టిబొమ్మలు దహనం చేయడంతో పాటు ఆయన పర్యటనలు కూడా అడ్డుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన



- మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి
- సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి

నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 26::తాండూరు పట్టణంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజు గౌడ్ తాండూరు బస్టాండ్ సమీపంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు విఠల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. అదేవిధంగా ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులను వారు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి

- పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు







మహేశ్వరం,నవంబర్ 26, (నగరనిజం):ప్రతి విద్యార్థికి విద్యార్థి దశలోనే దేశ రాజ్యాంగం పట్ల అవగాహన ఎంతో అవసరమని పులిమామిడి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రేవేళ్ళ సాయి కుమార్ పేర్కొన్నారు. బుధవారం కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు రాజ్యాంగం పట్ల అవగాహన కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘం అధ్యక్షుడు రేవెల్లె సాయికుమార్ మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి రాజ్యాంగంతోపాటు సమాజం పట్ల అవగాహన పెంచుకోవడం నేటి సమాజంలో ఎంతో ముఖ్యమన్నారు. బుధవారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వచ్చే ఏడాది జనవరి 26 నాడు విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ విద్యార్థులకు సమానత్వం ప్రజాస్వామ్యం స్వేచ్ఛ న్యాయం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జయంతి, స్టాండ్లీ ,శిరీష డాక్టర్ జె బుగ్గరాములు, జిఎస్ బుచ్చయ్య అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# నగరనిజం జిల్లా అనుబంధం

## ప్రతాప్ రెడ్డి పెద్దకర్మలో కాంగ్రెస్ నేతల సానుభూతి సందర్శన

- బండి రమేష్, యలమంచి ఉదయ్ కిరణ్ కుటుంబాన్ని పరామర్శించారు



కుత్బుల్లాపూర్, నవంబర్ 26 (నగర నిజం ప్రతినిధి):శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మరియు కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి ఇటీవల స్వర్గస్తులయ్యారు. రాజకీయ, సామాజిక వర్గాల్లో ప్రఖ్యాతి గాంచిన ప్రతాప్ రెడ్డి సౌమ్య స్వభావం, ప్రజల పట్ల ఉన్న అనురాగం, సర్వసాధారణ జీవన విధానం వల్ల అందరి మనసులు గెలుచుకున్నారు. ఆయన మరణం కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర విచారం కలిగించింది.ఈ రోజు ఆయన పెద్దకర్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు యలమంచి ఉదయ్ కిరణ్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో కలిసి కుటుంబాన్ని సందర్శించి సానుభూతి తెలిపారు.వారితో పాటు వంశీ, గోకినేపల్లి రమేష్, రత్నాచారి, కామినేని వాసు, వినోద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ు "ప్రతాప్ రెడ్డి అందరికీ ఆదర్శప్రాయుడు. ఆయన క్రమశిక్షణ, నిబద్ధత, ప్రజల పట్ల ఉన్న సేవాభావం కాంగ్రెస్ కార్యకర్తలకు స్ఫూర్తి. రఘునందన్ రెడ్డి ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల కోసం పనిచేస్తారని నమ్మకం ఉంది" అన్నారు.యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ు "ప్రతాప్ రెడ్డి సేవలు మరువలేనివి. ఆయన కుటుంబానికి ఈ కష్ట సమయంలో భగవంతుడు ధైర్యం, శాంతి ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాం" అన్నారు.కార్యక్రమానికి ప్రాంతీయ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, బంధుమిత్రులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై సంతాపం వ్యక్తం చేశారు.ప్రతాప్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## టిఆర్‌పి పార్టీ చౌటుప్పల్ మండల ఇన్చార్జిగా కడ్డాల యాదగిరి నియామకం



చౌటుప్పల్ నవంబర్ 26 (నగర నిజం) :తెలంగాణ రాజ్యాధికార పార్టీ చౌటుప్పల్ మండలం ఇన్చార్జిగా చౌటుప్పల్ మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన కడ్డాల యాదగిరి ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఇంచార్జి యాదగిరి మాట్లాడుతూ నా మీద నమ్మకం తో ఇంచార్జ్ గా నియమించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధా గాని హరి శంకర్ గౌడ్ లకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్, రాష్ట్ర యువ నాయకులు బొడ్డుపల్లి చంద్రశేఖర్, రాష్ట్ర సౌత్ సోషల్ మీడియా కన్వీనర్ మార్త శ్రీనివాస్ , ఇట్టి ఎన్నికకు సహకరించిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

## నూతన లేబర్ చట్టాలను రద్దు చేయాలి



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

ఇబ్రహీంపట్నం, నవంబర్ 26 ( నగరనిజం ) : కార్మికుల హక్కుల్ని కాలరాస్తున్న నూతన లేబర్ చట్టాన్ని వెంటనే రద్దుచేసి కార్మికుల సంక్షేమాన్ని కాపాడాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఇబ్రహీంపట్నంలోని మొహక్ కంపెనీలలో కార్మికుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్పొరేట్లకు ఊడిగం చేసి కార్మికుల శ్రమను దోచుకునేందుకు, పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాసేందుకు బీజేపీ నూతన లేబర్ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. తక్షణమే 4 లేబర్ కోడ్ లకు అమలుకు జారీ చేసిన ఉత్తర్వులను విరమించుకుని, లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీని మూలంగా కొట్లాడి మంది కార్మికులు ఇబ్బంది పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే నూతన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, లేనిపక్షంలో ఢిల్లీ రైతు పోరాటంలా మరో కార్మిక పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్, కాడిగల్ల భాస్కర్, సీఐటీయూ ఇబ్రహీంపట్నం మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఏల్లెష్, సీపీఐ(ఎం) నాయకులు శంకర్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సన్మానించిన బిల్డింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ అధినేత భాస్కర్



హైదరాబాద్ నవంబర్ 26 (నగరనిజం న్యూస్ ): జూబ్లీహిల్స్ ఇన్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారం ఈరోజు అసెంబ్లీలో అట్టహాసంగా జరిగింది. కార్యక్రమం లో బిల్డింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నార్మల్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జూబ్లీహిల్స్ ఉపయోగంలో బిల్డింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ నవీన్ యాదవ్ గెలుపుకు పూర్తి మద్దతు ఇచ్చింది. రాబోవు రోజుల్లో ప్రభుత్వం నుంచి రావలసిన పెండింగ్ బిల్లులను విడుదలకు తన వంతు కృషి చేస్తానని నవీన్ యాదవ్ హామీ ఇచ్చారు. అనంతరం నవీన్ యాదవ్ అమరవీరుల స్థూపం వద్ద నివాళు లర్పించి , గాంధీభవన్ కు భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

## 12 మంది మహిళలు సహా మొత్తం 41 మంది నక్సలైట్లు లొంగుబాటు



బీజాపూర్ నవంబర్ 26 (నగరనిజం న్యూస్ ): కేంద్ర బలగాలు చేపడుతున్న ఆపరేషన్ నేపథ్యంలో భారీగా మావోయిస్టులు లొంగిపోతున్నారు. ఇప్పటికే పలువురు టాప్ కమాండోలతోపాటు పెద్ద ఎత్తున మావోలు పోలీసుల ముందు లొంగిపోయారు. తాజాగా మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. బుధవారం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 12 మంది మహిళలు సహా మొత్తం 41 మంది నక్సలైట్లు ఆయుధాలతో సహా సీనియర్ పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు. వీరిలో 32 మంది నక్సలైట్ల తలలపై రూ. 1.19 కోట్ల రివార్డు ఉన్నట్లు అధికారులు తెలిపారు. లొంగిపోయిన 41 మంది నక్సలైట్లలో 39 మంది దక్షిణ సబ్–జోనల్ బ్యూరో ఆఫ్ మావోయిస్టులకు చెందినవారుగా పోలీసులు వెల్లడించారు. వారందరూ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, తెలంగాణ రాష్ట్ర కమిటీ, నిషేధిత సంస్థ ధమ్తారి–గరియాబంద్–నువాపాడ విభాగాలతో సంబంధం కలిగి ఉన్నారని తెలిపారు. కాగా, ఇటీవల పోలీసుల ఎన్ కౌంటర్ లో మావోయిస్టు అగ్ర కమాండర్ హిడ్మా చనిపోయిన సంగతి తెలిసిందే.

## జీఓ నం.46ను భేషరతుగా ఉపసంహరించు కోవాలి

- జీఓ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షను ఆర్. కృష్ణయ్య
- బీసీలను నమ్మించి మోసం చేసిన ప్రభుత్వం భరతం పడతామన్నారు..మధుసూదన చారి
- 42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు వివిధ రూపాలలో ఉద్యమాలు : డా. వకుళాభరణం
- ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సినీ దర్శకుడు, నటుడు ఆర్. నారాయణమూర్తి



హైదరాబాద్ నవంబర్ 26 (నగరనిజం న్యూస్ )జిఓ నం.46ను భేషరతుగా ఉపసంహరించుకుని, 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ముందుకు రావాలని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. కోర్టులో వాదనలు పూర్తికాకముందే 46 విడుదల చేయడం, అలాగే ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.బుధవారం నాడు ఉద్యమ కార్యాచరణలో భాగంగా నగరంలోని విద్యానగర్ బీసీ భవన్‌లో ఆర్. కృష్ణయ్య ఒక రోజు రిలే నిరాహార దీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహనరావు అధ్యక్షత వహించారు.దీక్ష శిబిరంలో ప్రసంగించిన ఆర్. కృష్ణయ్య, %+ూ% 46 కారణంగా సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. పలు జిల్లాల్లో, అనేక మండలాల్లో, గ్రామాల్లో బీసీలకు ఒక్క సర్పంచ్ లేదా వార్డు సభ్యుని సీటు కూడా కేటాయించలేదని లెక్కలతో సహా వివరించారు. బీసీలకు ఇంతకన్నా పెద్ద మోసం మరొకటి లేదని విమర్శించారు.ఈ మోసాన్ని ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా ఉద్యమాలు, ధర్నాలు, మౌన దీక్షలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల ఇళ్ల వద్ద దీక్షలు, అలాగే ఈ నెల 29న రహదారుల దిగ్బంధం వంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు అమలు అయ్యేంత వరకు ఉద్యమాలను ఆపేది లేదని, అవసరమైతే రోజురోజుకు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేసిన మోసానికి తగిన గుణపాఠం చెప్పాలని, బీసీల హక్కుల సాధన కోసం ఇదే సరైన సమయమని అన్నివర్గాల బీసీ ప్రజలు ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు.శాసన మండలిలో %దీ=ూ% పార్టీ ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదన చారి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చర్యను ఖండించారు. దీన్ని తాడి గుడ్డతో గొంతు కోయడం లాంటిదని వ్యాఖ్యానించారు. రిజర్వేషన్లు సాధించేంతవరకు విశ్రాంతి తీసుకోమని, పార్టీ ఉద్యమానికి పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు.డా. వకుళాభరణం కృష్ణమోహనరావు మాట్లాడుతూ, కాంగ్రెస్ అంటే మోసం అనేది ప్రజలకు తెలిసిపోయిందని అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక రెండేళ్లు డ్రామా నడిపి, ఇప్పుడు ఇవ్వలేమని చేతులు ఎత్తివేయడం దుర్మార్గమని విమర్శించారు.సినీ దర్శకుడు, నిర్మాత, నటుడు ఆర్. నారాయణమూర్తి మాట్లాడుతూ, రేవంత్ ప్రభుత్వం ఇలా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. దీక్షకు పూర్తి మద్దతు ప్రకటించారు.బీసీ యునైటెడ్ ఫ్రంట్ చైర్మన్ పాలూరు రామకృష్ణయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ వైఖరిని ఖండించారు. ఉద్యమాన్ని తీవ్రతరం చేసి హక్కులు సాధించడానికి సిద్ధమని తెలిపారు.రాష్ట్ర బిజెపి బిసి మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ, బిజెపి పూర్తిస్థాయి మద్దతును అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం 42 శాతం మాటకు కట్టుబడి రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ డా. ర్యాగ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం తప్పులు చేసి కేంద్రంపై ఆరోపణలు చేయడం అవివేకమని వ్యాఖ్యానించారు. రేవంత్ ప్రభుత్వం ఇప్పటివరకు తీసుకున్న చర్యలు అన్నీ తప్పు విధానాలేనని, నిజాయితీ ఉంటే బీసీలకు రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.దీక్ష సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. దీక్ష జరుగుతున్న సమయంలో విద్యానగర్ పరిసర ప్రాంతాలు బీసీ సంఘాల ప్రతినిధులతో కోలాహలంగా కనిపించాయి. దీక్షలో వివిధ కుల సంఘాల నాయకులు, ప్రముఖులలో గుజ్జ సత్యం, గౌరిజె మల్లేశ్ యాదవ్, నీలా వెంకటేష్, జి. అంజి, సి. రాజేందర్, గుడిసె వాసుల సంఘం అధ్యక్షులు బాకి రవి, భుమన్నా యాదవ్, రాజా గౌడ్, సతీష్, ఆనంద్, అన్నపూర్ణ గౌడ్, జి. పద్మ,కే. లక్ష్మి,లతా సింగ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

## అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం

- అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా





వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 26 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో అసంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అన్నారు. ఇసుక, ఎర్రమట్టి మరియు ఎర్ర రాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా కఠిన చర్యలకు ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లా టాస్క్ ఫోర్స్ నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు జిల్లావ్యాప్తంగా అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం మోపాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండా సహజ వనరులను తరలిస్తున్న వారిపై నిఘా పెంచి, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించారు. గత నాలుగు రోజులలో జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు 6 ఇసుక ట్రాక్టర్లను, 3ఎర్రమట్టి టిప్పర్ లను, ఒకటి ఎర్రరాయి లారీ ని మరియు ఒక జేసిబి తో కలిపి మొత్తం 10 వాహనాలను సీజ్ చేసి నిందితులపైనా కేసులు నమోదు చేయడం జరిగిందని తెలియజేశారు.అట్టి వివరాలలోకి వెళ్ళగా, ఈ విస్తృత తనిఖీలలో భాగంగా బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను, అలాగే, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గిరిగేట్‌పల్లి గ్రామంలో అనుమతి లేకుండా ఎర్రమట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలను మరియు ఒక జేసీబీ వాహనాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇసుక ట్రాక్టర్‌ను, యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రరాయిని తరలిస్తున్న లారీని టాస్క్ ఫోర్స్ అధికారులు అదుపులోకి తీసుకొని, సంబంధిత పోలీస్ స్టేషన్లలో బాధ్యులైన డ్రైవరుల,యజమానులపైనా చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు.జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా మాట్లాడుతూ, ఈ అక్రమ రవాణా వలన ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడమే కాక, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ దాడులు నిరంతరం కొనసాగుతాయని తెలియజేశారు. జిల్లా ప్రజలు ఎవరైనా ఎక్కడైనా అక్రమ తరలింపులు జరిగిన, అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులకు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపినారు.

## ఆక్రమణకు గురైన అవుసుల కుంటకు యధావిధిగా మరమ్మతులు

- కుంటకట్ట అక్రమాలపై స్పందించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



మెదక్ బ్యూరో/ నగర నిజం :గత మూడు రోజుల క్రితం తూప్రాన్ పట్టణంలో అవుసుల వాణి కుంటకట్ట ఆక్రమణకు గురవుతే స్పందించిన అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆదేశాల మేరకు కుంట కట్టర్ ను యధావిధిగా పునర్ నిర్మించారు. ఇరిగేషన్ డియి శ్రీకాంత్ మరియు ఏఈ అనిరాధ లు అక్రమార్కులు ధ్వంసం చేసిన కుంటాకట్టను జేసీబీ తో యధావిధిగా చేశారు. కుంట కు సంబంధించిన అసలు యజమాని లక్ష్మణ్ రావు కుటింబికులు అక్కడకు చేరుకుని మీడియా తో మాట్లాడుతూ అసలు పట్టాదారులము మేమె అంటూ ఈ కుంటను త్రవ్వే అధికారం ఎవరికి లేదని అన్నారు. మేము అనుమతి ఎవరికి ఇవ్వలేదని కుంటను త్రవ్విన అక్రమార్కులను హెచ్చరించారు. అనంతరం అక్కడకు వచ్చిన కాంగ్రెస్ నాయకులు తూప్రాన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, విశ్వరాజ్, కొడిప్యాక నారాయణ గుప్త, మామిండ్ల కృష్ణ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అక్రమాలను సహించదని ఈ కుంటకట్ట కబ్జా లో పార్టీకి గాని, మా నాయకులు మాజీ ఎమ్మెల్యే తూముకుంటా నర్సారెడ్డి గారికి ఎలాంటి సంబంధం లేదని మీడియా సమావేశంలో తెలిపారు. అనంతరం కుంట కట్ట ను పునరుద్ధరించడంలో కీలకంగా పని చేసిన జర్నలిస్టుల ను అభినందించారు. అక్రమాలకు అడ్డుకట్టవేయడంలో విజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, పాత్రికేయులు కలిసి పటాకులు కాల్చారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, విశ్వరాజ్, మామిండ్ల క్రిష్ణ, నారాయణ గుప్త, బొంది సిద్దిరాములు గౌడ్, యం.డి ఉమర్, బొల్లు నాగులు మరియు స్థానిక విలేకరులు పాల్గొన్నారు.

## 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు : ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్‌నగర్



హయత్‌నగర్, నవంబర్ 26, (నగర నిజం): 76వ భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని నవంబర్ 26న ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లో రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసిల సంయుక్త ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి ఇందిరా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతలు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, మన దేశ పరిస్థితులకు తగిన విధంగా అత్యుత్తమ రాజ్యాంగాన్ని రూపుదిద్దారని పేర్కొన్నారు. రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, హక్కులు దేశ ప్రజలందరికీ బలాన్నిస్తున్నాయని ఆమె అన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డా. డి. శ్రీపతి నాయుడు మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాలలోకెల్లా మన రాజ్యాంగం ప్రత్యేకమైనదని, దాని విలువలను, విశిష్టతను ప్రతి పౌరుడు తెలుసుకొని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వి. శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి. నరసింహ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. డి. మధు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఇ. యాదగిరి రెడ్డి, డా. ఎస్. శారదా దేవి, ఎన్‌సిసిఆఫీసర్ డా. ధనరాజ్, అధ్యాపకులు డా. వి. నాగరాజు, డా. ఎస్. సుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్ నాగేంద్ర, డా. వి. గీతా నాయక్, డా. పి. రమాదేవి, డా. డి. మాక్ల, డా. వెంకటేశ్వర్లు, డా. అపర్ణ చతుర్వేది, డా. బాల నరసింహ, డా. అవేస్, డా. వి. శేఖర్, డా. వెంకటలక్ష్మి, డా. శశిధర్, యాదయ్య, మహబూబ్, నరసింహ, ప్రవీణ్, బాల, లైబ్రేరియన్ డా. ఏ. దుర్గాప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ డా. కె. అనిత, ఏవో జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులంతా చురుకుగా పాల్గొని, భారత రాజ్యాంగ విలువలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం దేశభక్తి, రాజ్యాంగ పట్ల గౌరవభావాన్ని మరింతగా పెంపొందించేలా జరిగింది.

## భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రముఖ న్యాయవాది దుగుంట్ల శ్రీధర్‌కు 2025 న్యాయ సేవ అవార్డు ప్రదానం



ఎల్బినగర్, నవంబర్ 26, (నగర నిజం): భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది దుగుంట్ల శ్రీధర్ కి 2025 న్యాయ సేవ అవార్డు ని ప్రదానం చేస్తూ ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బీసీల హక్కుల పరిరక్షణలో, అలాగే అన్ని వర్గాల పేద ప్రజలకు చట్టపరమైన సహాయం అందించడంలో ఆయన చేసిన విశేష సేవలను గుర్తిస్తూ ఈ అవార్డు ప్రకటించారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, బీసీ ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు, మరియు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమాన్ని బీసీ ఫెడరేషన్ నేతలు విజయవంతంగా నిర్వహించారు. దుగుంట్ల శ్రీధర్ మాట్లాడుతూ, సాధికారత కోసం పోరాడుతున్న వెనుకబడిన వర్గాలకు న్యాయం అందించడమే తన ముఖ్య ధ్యేయమని తెలిపారు. భవిష్యత్తులో మరింత సేవ చేయడానికి ఇది తాను పొందిన అవార్డు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు.

## ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



హైద్రాబాద్ నవంబర్.26.(నగరనిజం న్యూస్)..ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్ లిబర్టీ ప్లాజా బషీర్బాగ్ హైదరాబాద్ నందు ఘనంగా రాజ్యాంగ దినోత్సవం మును జరుపుకున్నారు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని స్థాపించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని దానికి రాజ్యాంగమే సులువైన మార్గమని తెలిపారు కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దశరథం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాదెండ్ల సుధాకర్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ లు వాసుదేవరావ్ పుష్పాంజలి మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ పద్మిని ఉపాధ్యక్షురాలు సరిత మాతృదేవోభవ సత్సంగ్ రెండు రాష్ట్రాల సెక్రటరీ విజయ కనకదుర్గ రామ తులసి ఫౌండేషన్ అధ్యక్షురాలు తులసి లక్ష్మి అడ్వైజర్ వేణు తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మహిళా నాయకులు



హైదరాబాద్, నవంబర్ 26, (నగర నిజం): జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను కాంగ్రెస్ మహిళా నాయకుల బృందం కలిసి శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ స్టేట్ బాడీ సీనియర్ నాయకులు జ్యోతి, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సురేఖ, బోరబండ డివిజన్ అధ్యక్షురాలు మహేశ్వరితో పాటు పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన నవీన్ యాదవ్ ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండాలని, మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని నేతలు ఆకాంక్షించారు.

నగరనిజం

25 మంగళవారం,నవంబర్,2025

# అవకాశం ఇస్తే అరూరు గ్రామాన్ని అభివృద్ధి చేయడం నా బాధ్యత బోగారం ధర్మయ్య



వలిగొండ నవంబర్ 26( నగర నిజం) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని అరూరు గ్రామం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బోగారం ధర్మయ్య హామీ ఇచ్చారు. సర్పంచ్‌గా ఆస్థానంలో అవకాశం లభిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టి ప్రతి కుటుంబం పురోగతి దిశగా నడవేలా చర్యలు తీసుకోవాలని సంకల్పించారు.తాను గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ కోసం పని చేస్తూ గ్రామ ప్రజలతో నడుచుకుంటూనే రాజకీయ ప్రయాణం సాగిస్తున్నాననితెలిపారు. “ఇప్పటిదాకా నేను పదవి కోరికతో పనులు చేయలేదు. గ్రామ ప్రజలందరితో కలిసిమెలిసి, ఒప్పించి, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలనే లక్ష్యమే నాకు ఉంది,” అని ధర్మయ్య వివరించారు.అధిష్టానం అవకాశం ఇస్తే బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తానని, అవకాశం దక్కకపోతే ఇండిపెండెంట్ అభ్యర్థిగా కూడా సర్పంచ్‌గా బరిలో దిగేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. ప్రజల మద్దతు, ఆశీస్సులు ఉంటే ఆరూర్ గ్రామం రూపు మారు మ్రోగేలా పని చేస్తానని ధర్మయ్య నమ్మకంగా చెప్పారు.

# తెలంగాణ వన్యప్రాణి సంరక్షణలో కొత్త అధ్యాయం

- **ప్రయోగాత్మకంగా టెక్నాలజీతో వైల్డ్ సెఫ్టీ**
- **దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ అటవీ శాఖ చర్యలు**
- **అడవులు, అడవుల్లో వన్యప్రాణులను సంరక్షించడమే మా జెండా... ఎజెండా**
- **కొండా సురేఖ రాష్ట్ర అటవీ శాఖ మంత్రి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 26 నగర నిజం : తెలంగాణ రాష్ట్రంలో పులుల సంరక్షణలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో హైదరాబాద్ అరణ్యభవన్‌లో స్టేట్-లెవల్ టైగర్ ప్రొటెక్షన్ అండ్ మానిటరింగ్ సెల్‌ను ప్రారంభించింది. ఈ చర్య పులలను పరిరక్షించేందుకు పెద్ద ఎత్తున ఉపయోగపడనుంది. దాంతోపాటు, పులులు, మనుషుల మధ్య సంఘర్షణను కూడా తగ్గించనుంది. దేశంలోని చాలా రాష్ట్రాలు ఇప్పటికీ జిల్లాల వారీగా, విడివిడిగా పులుల కదలికలను గమనిస్తుండగా, తెలంగాణ మాత్రం మొత్తం రాష్ట్రాన్ని కవరుచేసే కేంద్రీకృత కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ఇలాంటి సాంకేతిక వ్యవస్థలు ప్రస్తుతం కర్ణాటక, మధ్యప్రదేశ్‌లలో మాత్రమే కొంతవరకు అమల్లో ఉన్నాయని అటవీ అధికారులు చెబుతున్నాయి. 2023 డిసెంబర్ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అటవీ శాఖ మంత్రి అయ్యాక... ఈ చర్యలు మరింత వేగవంతం అయ్యాయి.

**• టైగర్ సెల్ ఎందుకు అసలు?**

సాధారణంగా వన్యప్రాణి విభాగాలు తమ తమ పరిధుల్లోనే పని చేస్తుంటాయి. కానీ, తెలంగాణ నూతన టైగర్ సెల్ ఇందుకు వినూత్నంగా ఉన్నది. ఈ విభాగం నిత్యం పులులు, చిరుత పులుల కదలికల పర్యవేక్షించనున్నది. దాంతోపాటు, పులులు... పులుల మధ్య ఘర్షణ ప్రాంతాలు... మనుషులు, పులుల మధ్య సంఘర్షణ ప్రాంతాలను గుర్తించి నిత్యం నిఘా ఉంచుతుంది. దాంతోపాటు, ఆ ప్రాంతాన్ని అనునిత్యం అంచనా వేస్తూ మ్యాపింగ్ చేసి పెట్టనుంది. దాంతోపాటు, అడవి ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ట్రాకింగ్ చేయనుంది. యాంటీ-పోచింగ్, రెస్క్యూ బృందాల తక్షణ పాట్రోలింగ్ చేసేందుకు ఉపయోగపడుతుంది. ఇవన్నీ సమగ్రంగా ఒకే చోట నిర్వహించే వ్యవస్థ ఈ టెగల్ సెల్ కింద చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి కేంద్రీకృత వ్యవస్థ భారతదేశంలో చాలా అరుదుగా ఉంది.

**• పులుల కారిడార్లలో టైగర్ సెల్ ఎలా ఉపయోగం?**

రాష్ట్రంలోని కవాల్, ఏటూరునాగారం, కిన్నెరసాని, నిర్మల్, కామారెడ్డి, జగిత్యాల జిల్లాల్లోని పులుల కదలికలు సెల్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తారు. వీటితో పాటు మహారాష్ట్ర-ఛత్తీస్‌గఢ్-ఉత్తర తెలంగాణ అడవులను ఆంధ్రప్రదేశ్ అటవీ ప్రాంతాలతో కలిపే ఈ మార్గం దేశవ్యాప్తంగా ముఖ్యంగా టైగర్ కారిడార్‌గా గుర్తించి ఆ ప్రాంతాల్లో నిఘా ఉంచనున్నారు. అయితే, పొరుగు రాష్ట్రాల్లో సరైన పర్యవేక్షణ లేకపోయినా, తెలంగాణ మాత్రం నిరంతర మానిటరింగ్ చైన్‌ను ఏర్పరచి ముందడుగు వేయడం సర్వత్రా ప్రశంసలు వ్యక్తం అవుతున్నది. పులుల సంచారం తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్విక్ రియాక్షన్ టీమ్స్ పై ఈ సెల్‌కు ప్రత్యక్ష నియంత్రణ ఉండనుంది. ఇతర రాష్ట్రాల్లో సాంప్రదాయ పద్ధతిలో జిల్లాల అనుమతులతో ఆలస్యం జరుగుతుంది. తెలంగాణలో మాత్రం టైగర్ కమాండ్ సెంటర్ నుంచే నేరుగా టీంలను పంపే విధానాన్ని ఈ విధానంలో అవలంభించనున్నారు. పులులు గ్రామాల వద్ద కనిపించినా, వేట ముఠాల కదలికలు ఉన్నా, పశువులపై దాడులు జరిగినా, గాయపడిన పులులకు చికిత్స అవసరమైనా - స్పందన మరింత వేగంగా అందేలా వ్యవస్థ రూపొందించి ముందుకు వెళుతున్నారు.

**• శాస్త్రీయ పద్ధతిలో పులుల సంరక్షణ**

టైగర్లపై రేడియో కాలర్ అమర్చే కార్యక్రమాన్ని కూడా తెలంగాణ ప్రారంభించేందుకు సిద్ధమైందని అటవీ అధికారులు చెబుతున్నారు. కర్ణాటక, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు ఈ విధానాన్ని ఎక్కువగా వాడుతుండగా, అనుమతి లభించిన వెంటనే తెలంగాణ కూడా ఈ జాబితాలో చేరనుంది. ఈ డేటా మొత్తం టైగర్ సెల్ నుంచే సేకరించి విశ్లేషించబడుతుంది. దాంతోపాటు, జాతీయ టైగర్ లెక్కల్లో తెలంగాణకు అదనపు ప్రయోజనం లభించనుంది.దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ లో తెలంగాణకు నూతన సెల్ పెద్దగా సహకరించనుంది. కేవలం రిజర్వుల్లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పులుల కదలిక పెరుగుతున్న వేళ, ఈ సెల్ కీలకంగా మారనుంది. భారతదేశంలో పులుల సంరక్షణకు గట్టి సమన్వయం, సాంకేతిక నిఘా, వేగవంతమైన ఫీల్డ్ స్పందన అవసరమైన ఈ సమయంలో, తెలంగాణ టైగర్ కమాండ్ అండ్ కంట్రోల్ సెల్ జాతీయ స్థాయిలో ప్రాముఖ్యతగల ముందడుగుగా నిలవనుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**• అడవులు, అడవుల్లో వన్యప్రాణులను సంరక్షించడమే మా జెండా... ఎజెండాః రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.**

అడవులు, అడవుల్లో వన్య ప్రాణులను సంరక్షించడమే మా ప్రజా ప్రభుత్వం జెండా... ఎజెండా అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ పేర్కొన్నారు. వన్య ప్రాణులు ఇతర జీవుల మనుగడ మీద మన ఉనికి ఆధారపడి ఉందనే విషయం మనం నిత్యం గుర్తుంచుకోవాలన్నారు. పర్యావరణ, వన్యప్రాణుల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. రాష్ట్రంలోని అటవీ ప్రాంతాల్లో మనుషులు, వన్య ప్రాణుల మధ్య తరుచూ జరిగే సంఘరణ్లు%ా% దాడులు నేపథ్యంలో మన తెలంగాణలో ఇప్పటికే పలువురు మనుషులు మరణించారన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. కొన్ని క్రూర జంతువులు కూడా ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి నెలకొంటుందన్నారు. ఈ నేపథ్యంలో మనుషుల భద్రత, వన్య ప్రాణుల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు 2019లోనే పలు కీలక సూచనలు చేసిందన్నారు. వాటిని ఆధారంగా తాము ముందుకు వెళుతున్నట్టు వివరించారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న ఢిల్లీ వాసి

- **క్యాబ్ లో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు**
- **క్షణాల వ్యవధిలో మొబైల్ ఫోన్ ను గుర్తించి బాధితుడికి అందజేసిన ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్**
- **ఎస్సై శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన ఢిల్లీ ప్రయాణికుడు శివం మిశ్రా**



రాజేంద్రనగర్,నవంబర్ 26(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ విమానాశ్రయం వద్ద క్యాబ్ లో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న ఢిల్లీ యువకుడికి ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ అండగా నిలిచారు. క్షణాల వ్యవధిలో క్యాబ్ డ్రైవర్ ను గుర్తించి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్.... బాధితుడికి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అందజేయడంతో అతని ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ ఘటన శంషాబాద్ విమానాశ్రయంలో బుధవారం నాడు జరిగింది. శంషాబాద్ విమానాశ్రయం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శివం మిశ్రా అనే ఢిల్లీకి చెందిన యువకుడు ఆఫీసు పని మీద ఢిల్లీ నుండి హైదరాబాద్ కు వచ్చాడు. వచ్చిన పని ముగించుకొని ఢిల్లీకి వెళ్లడానికి హైదరాబాద్ నుండి క్యాబ్ లో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నాడు. అయితే హడావిడిలో తన ఖరీదైన మొబైల్ ఫోన్ ను క్యాబ్ లో మర్చిపోయాడు. అప్పటికే క్యాబ్ వెళ్లిపోవడంతో ఏం చేయాలో దిక్కుతోచక సతమతమయ్యాడు. ఇంతలో విమానాశ్రయంలో డ్యూటీ లో ఉన్న ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ కంటపడడంతో అతని వద్దకు వెళ్లి తన గోడు వెళ్ళబోసుకున్నాడు. దీంతో స్పందించిన ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్.... వెంటనే శివం మిశ్రా ప్రయాణించిన క్యాబ్ ను గుర్తించి డ్రైవర్ కు ఫోన్ చేశాడు. కారులో ప్రయాణికుడి మొబైల్ ఫోన్ విషయాన్ని తెలపడంతో సదరు డ్రైవర్ మొబైల్ ఫోన్ తీసుకొని వెంటనే శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నాడు. ఈ మేరకు కారులో లభించిన మొబైల్ ఫోన్ ను ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ కు అందజేశాడు. అనంతరం మొబైల్ ఫోన్ ను బాధితుడికి అప్పగించారు ఎస్సై శ్రీనివాస్. కారులో మిస్సయిన ఖరీదైన తన మొబైల్ ఫోన్ ను క్షణాల వ్యవధిలో గుర్తించి అప్పగించిన ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ కు బాధిత ఢిల్లీ యువకుడు శివం మిశ్రా కృతజ్ఞతలు చెప్పాడు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల రవీందర్ పెళ్లివేడుకకు హాజరు అయినా బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి



ఖమ్మం: (నగర నిజం బ్యూరో) నవంబర్ 26, ప్రముఖ గ్రానైట్ వ్యాపారస్తులు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల రవికుమార్ - శశికల దంపతుల కుమార్తె చిరంజీవి ఐశ్వర్య వివాహ మహోత్సవమునకు భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రల ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి హాజరు అయ్యి నూతన వధువుని సంప్రదాయ పద్ధతిలో పెళ్లిసారె ను కానుకగా ఇచ్చి ఆశీర్వదించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా కాలం తర్వాత మా ఆత్మీయ మిత్రులు , శ్రేయోభిలాషి ఇంట్లో జరుగుతున్న కళ్యాణ వేడుకకు హాజరైనందుకు చాలా సంతోషంగా ఉందని , అలాగే వారి బంధుమిత్రులను కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలుకరించారు . తన ఇంట్లో జరుగుచున్న శుభాకార్యం కు మా కుటుంబ సభ్యుల్లో ఒకరైన పొంగులేటి సుధాకర్ రెడ్డి మా ఆహ్వానాన్ని మన్నించి నూతన వధువును ఆశీర్వదించడానికి వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందని మా చిరకాల స్నేహం ఇలాగే ఎల్లపుడు ఉండాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నాను అని పొదిల రవికుమార్ మాట్లాడారు . ఈ కార్యక్రమం లొ బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు , జిల్లా నాయకులు వీరవెల్లి రాజేష్ , 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ , మండల నాయకులు పాలేపు రాము , మేడ సంపత్ లు పాల్గొన్నారు .

# బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం మొండిచెయ్యి



- **బీసీ లకు అన్యాయం జరిగితే సహించేది లేదు బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారవు**

ఖమ్మం: (నగర నిజం బ్యూరో), నవంబర్ 26, తెలంగాణ లో రానున్న స్థాన క సంస్థల ఎన్నికలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ విధానం లోపభూయిష్ట గా ఉందని దుయ్యబట్టరు . తెలంగాణా లో 50శాతం కి పైగా జనాభా ఉన్న బీసీ లకు కేవలం 17 శాతం రిజర్వేషన్ కేటాయించరన్ని ఆరోపించారు . రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం ఇస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పుడు అసలుకే మోసం చేసి తీవ్రమైన అన్యాయం చేసిందని అన్నారు . భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఒక్క సర్పంచ్ స్థానానికి కూడా బీసీ కేటాయించకపోవడం , రాష్ట్రం లోని కొన్ని మండలాలో సర్పంచ్ స్థానాలలో ప్రాతినిధ్యం బీసీ లకు లేకపోవడం ఇదెక్కడి రిజర్వేషన్ విధానం అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు . ఇది ఇలానే కొనసాగితే రాష్ట్రంలో బీసీ లు మీకు తగిన బుద్ధి చెబుతారాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు .

# డిసెంబర్ 1న సమతా మూర్తి కేంద్రంలో సామూహిక భగవద్గీత పారాయణం

- **గీత పారాయణం వేడుకకు భక్తులు భారీగా తరలిరావాలని అహోబిల జీయర్ స్వామి పిలుపు**





రాజేంద్రనగర్,నవంబర్ 26(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని సమతా మూర్తి కేంద్రం లో డిసెంబర్ 1వ తేదీన భగవద్గీత సామూహిక పారాయణం వేడుక ఉంటుందని అహోబిల జీయర్ స్వామి ప్రకటించారు. శంషాబాద్ మండలం తో పాటు హైదరాబాద్ జంట నగరాల నుండి భక్తులు భారీగా ఈ వేడుకకు తరలిరావాలని అహోబిల జీయర్ స్వామి పిలుపునిచ్చారు. త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో భగవద్గీత సామూహిక పారాయణం వేడుక ఉంటుందని ఆయన తెలిపారు. డిసెంబర్ 1వ తేదీన ఉదయం 9:30 భగవద్గీత సామూహిక పారాయణం వేడుకలు అవుతుందని, భక్తులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అహోబిల జీయర్ స్వామి సూచించారు. జీవితంలో ప్రతి మనిషి ఏదో కావాలని తపన పడడం తప్ప దాన్ని సాధించడానికి ఎలాంటి ప్రయత్నం చేయబోరని అహోబిల జీయర్ స్వామి అభిప్రాయపడ్డారు. ప్రయత్నిస్తే జీవితంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదని ఆయన భక్తులకు గుర్తు చేశారు.

# శంషాబాద్ మండలంలో నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

- **ఏర్పాట్లను పరిశీలించిన ఎన్నికల అధికారి మున్నీ, శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి**
- **21 గ్రామపంచాయతీలను 7 క్లస్టర్లుగా విభజించిన అధికారులు**
- **నామినేషన్ల స్వీకరణ పై సిబ్బందికి అధికారుల శిక్షణ**
- **ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ**



రాజేంద్రనగర్,నవంబర్ 26(నగరనిజం ప్రతినిధి):పంచాయతీ పోరుకు ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో తొలివిడత నామినేషన్ల కోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని 21 గ్రామపంచాయతీలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారి, శంషాబాద్ ఎంపీడీవో మున్నీ ప్రకటించారు. గురువారం (నేటి) నుండి శనివారం వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని ఎంపీడీవో మున్నీ వెల్లడించారు. శంషాబాద్ మండలం లోని 21 గ్రామ పంచాయతీలను ఏడు క్లస్టర్లుగా విభజించి నామినేషన్ల స్వీకరణ కోసం ఏర్పాట్లు చేసినట్లు ఆమె వివరించారు. మొదటి క్లస్టర్ పెద్ద షాపూర్ గ్రామపంచాయతీలో పెద్ద షాపూర్, పెద్ద షాపూర్ తాండ, అలీ కోల్ తండా గ్రామ పంచాయతీలకు సంబంధించిన నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని ఎన్నికల అధికారి మున్నీ వెల్లడించారు. అదేవిధంగా 2వ క్లస్టర్ నర్కూడ గ్రామపంచాయతీలో నర్కూడ, చౌదరి గూడ, కవ్వగూడ గ్రామ పంచాయతీలకు సంబంధించిన నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా3వ క్లస్టర్ సుల్తాన్ పల్లి లో కాచారం, సుల్తాన్ పల్లి, నానాజీపూర్ గ్రామ పంచాయతీలకు సంబంధించిన అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయాలని ఆమె సూచించారు. కాగా 4వ క్లస్టర్ రామానుజాపూర్ గ్రామపంచాయతీలో బోటి గూడ, రామానుజాపూర్, మల్కారం గ్రామపంచాయతీలకు సంబంధించిన అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయాల్సి ఉంటుందని ఎన్నికల అధికారి మున్నీ పేర్కొన్నారు. అదేవిధంగా 5వ క్లస్టర్ పెద్దతూప్ర గ్రామపంచాయతీలో పెద్దతూప్ర, పెద్దతూప్ర తాండ, ముచ్చింతల్ గ్రామ పంచాయతీలకు సంబంధించిన అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయాలని సూచించారు. మరోవైపు 6వ క్లస్టర్ మదనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మదనపల్లి, మదనపల్లి కొత్త తండా, మదనపల్లి పాత తండా గ్రామపంచాయతీలకు సంబంధించిన అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయాలని ఆమె సూచించారు. ఇక 7వ క్లస్టర్ పాల్మాకుల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జూకల్, పిల్లోనిగూడ పాలమాకుల్ గ్రామపంచాయతీలకు సంబంధించిన అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయాలని ఎన్నికల అధికారి ఎంపీడీవో మున్నీ వెల్లడించారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం ఎన్నికల అధికారి మున్నీ, శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి, ఎస్ఐ నరసింహారావు తదితర అధికారులు నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను పరిశీలించారు. మరోవైపు నామినేషన్ల స్వీకరణకు సంబంధించి సిబ్బందికి అధికారులు శిక్షణ ఇచ్చారు.

# కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

- రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత ఎర్ర యాకన్న



కూకట్పల్లి, నవంబర్ 26,(నగర నిజం ప్రతినిధి) : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్‌లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకన్న అధ్యక్షత వహించారు. రాజ్యాంగ నిర్మాత, భారత మహా రత్నుడు, భారత ప్రజాస్వామ్యానికి శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎర్ర యాకన్న మాట్లాడుతూ, “భారత రాజ్యాంగం మనందరికీ సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, న్యాయం అనే ప్రాథమిక హక్కులను ప్రసాదించిన గొప్ప పత్రం. భారత గణతంత్రాన్ని ప్రపంచంలో అత్యుత్తమ ప్రజాస్వామ్యంగా నిలబెట్టడానికి రాజ్యాంగం బలమైన పునాది” అని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రజాస్వామ్యం బలోపేతం కావాలంటే యువత రాజ్యాంగాన్ని తెలుసుకోవాలని, సమాజంలో ఉన్న వివక్ష, అసమానతలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులవ్వాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని, నిజాయితీతో ప్రజలకు వాస్తవాలు తెలియజేయడం పత్రిక ధర్మమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి నగేష్, సాంస్కృతిక శాఖ కార్యదర్శి రంజిత్ ముదిరాజు, జాయింట్ సెక్రెటరీ అంజిబాబు, సుజాత, సభ్యులు బాబికాంత్, అనిల్ కిషోర్, శివ కుమార్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తొండుపల్లి వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

- బిక్షాటకుడై ఉంటాడని భావిస్తున్న పోలీసులు
- అనారోగ్యం, చలి తీవ్రత కారణంగా మృతి చెంది ఉంటాడని పోలీసులు అనుమానం
- మృతదేహం ఉస్మానియా ఆసుపత్రికి తరలింపు





రాజేంద్రనగర్,నవంబర్ 26(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి వెల్లడించారు. మృతుడు భిక్షాటకుడై ఉంటాడని భావిస్తున్నట్లు చెప్పారు.సీఐ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం.... శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి ఔటర్ రింగ్ రోడ్డు డివైడర్ మధ్యలో గుర్తు తెలియని వ్యక్తి కుళ్లిపోయిన మృతదేహం (45) పడి ఉన్నట్లుగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలాన్ని సందర్శించిన శంషాబాద్ పెట్రోలింగ్ మొబైల్ పోలీసులు.... మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు భిక్షాటకుడై ఉంటాడని భావిస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు. మృతుడి ఒంటిపై ఒక టీ షర్టు తప్ప ఎలాంటి దుస్తులు ధరించ లేదని సీఐ వివరించారు. మృతుడి చేతి వేళ్లకు మూడు ఉంగరాలు ఉన్నాయని చెప్పారు. అయితే మృతుడు వారం రోజుల క్రితం ఔటర్ రింగ్ రోడ్డు పైన సంచరిస్తుండడంతో ఔటర్ రింగ్ రోడ్ పెట్రోలింగ్ సిబ్బంది గుర్తించి అతన్ని కిందకు దింపేశారని సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు. బహుశా మృతుడు అనారోగ్యంతో చలి తీవ్రతకు తట్టుకోలేక చనిపోయి ఉంటాడని భావిస్తున్నట్లు చెప్పారు. మృతుడికి సంబంధించి ఎవరైనా బంధువులు ఉంటే శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సిఐ నరేందర్ రెడ్డి సూచించారు.

# మెదక్ కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం



మెదక్ బ్యూరో: నగర నిజం: 26 నవంబర్ 2025ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం మెదక్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను డిపిఆర్ఓ తో కలిసి జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, ప్రవీణ్, కార్యాలయ ఉద్యోగులు, ప్రవీణ్, ప్రసాద్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం నూతన శాసనసభ్యుడుగా నవీన్ కుమార్ యాదవ్ అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం



కూకట్పల్లి నవంబర్ 26,(నగర నిజం ప్రతినిధి) :జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి నూతనంగా శాసనసభ్యుడిగా ఎన్నికైన నవీన్ కుమార్ యాదవ్ ప్రమాణ శ్రీకారోత్సవ కార్యక్రమం అసెంబ్లీలో బుధవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.టీపీసీసీ ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నియోజకవర్గ కార్యకర్తలతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు .ప్రమాణ స్వీకారం అనంతరం నవీన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం వారి సమస్యల పరిష్కారంలో ముందుండాలని బండి రమేష్ సూచించారు.

# కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



జగిత్యాల్ నవంబర్ 26 (నగర నిజం) జగిత్యాల జిల్లా అడిషనల్ ఎస్పీగా ఇటీవల నూతనంగా నియమితులైన శేషాద్రిని రెడ్డి కలెక్టర్ సత్య ప్రసాద్ ను బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు ఆమె పూల మొక్కను అందజేశారు. కలెక్టర్ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. మెరుగైన విధులను నిర్వర్తించి శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడాలని సూచించారు.

# అవుసుల కుంట కట్ట పునరుద్ధరణ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చొరవకు ప్రజల ప్రశంసలు



మెదక్ బ్యూరో : నగర నిజం తూప్రాన్, నవంబర్ 26 :తూప్రాన్ పట్టణ నడి బొడ్డులోని ఆర్డీవో కార్యాలయానికి వెళ్లే దారిలో ఉన్న అవుసుల కుంట కట్ట గత కొద్దిరోజులుగా ఆక్రమణకు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి చొరవతో అధికారులు కుంటకట్టను యథావిధిగా పునరుద్ధరించి ప్రజల మన్ననలు పొందారు. మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు ఇరిగేషన్ డిఈ శ్రీకాంత్, ఏఈ అనురాధ, రెవెన్యూ శాఖ డిప్యూటీ తహసిల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ ప్రేమ్‌కుమార్ బృందంతో కలిసి కుంట కట్ట ను పరిశీలించి, అక్రమార్కులు %జీజదీ%తో ధ్వంసం చేసిన కుంట కట్టను మళ్లీ పటిష్టంగా రీ స్టోర్ చేశారు. మేమే అసలు పట్టాదారులం ఎవరికి అనుమతి ఇవ్వలేదు అంటూ రెవెన్యూ, ఇరిగేషన్, పోలీసులకు పిర్యాదు . పాత కుంట కట్ట, తెట్టతో, మెట్ల తో నిర్మించిన మా బావి, కట్ట అన్యాక్రాంతం అయితే సహించం అంటూ రంగం లోకి దిగిన అసలు భూ యజమానులు సంఘటనా స్థలానికి చేరుకున్న కుంట యజమానులు అవుసుల షరాఫ్ లక్ష్మణ్‌రావు, ప్రభాకర్, మధుసూదన్‌రావు, ప్రకాష్‌రావు సంఘటనా స్థలంలో మాట్లాడుతూ ఈ కుంటకు మేమే అసలు పట్టాదారులం. త్రవ్వేందుకు ఎవరికి అనుమతి ఇవ్వలేదు. ఆక్రమణకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. మా భూమిని అక్రమంగా తవ్వాలంటే చట్టపరమైన చర్యలు తప్పవు” అని హెచ్చరించారు. ఓ నలుగురు విలేఖరులు సభ్య సమాజం తలదించుకునేలా దురాక్రమణ దారులకు వత్తాసు పలుకుతూ ప్రజల కుంట కట్ట ను కాపాడాల్సిన కొందరు విలేఖరులు లోపాయికార ఒప్పందం చేసుకొని తప్పుడు వార్తలు వ్రాసిన సదరు విలేఖరుల పై ఆయా పేపర్ల యాజమాన్యాలకు ఫిర్యాదు చేసి ఇలాంటి బ్లాక్ మెయిల్ విలేఖరులపై తగు చర్యలు తీసుకోవాలని వారిపై అన్ని పేపర్ కటింగ్ లతోపాటు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం తూప్రాన్ మండలం లోని ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అక్రమాలను సహించదు అని తెలిపారు. కొందరి తో పార్టీ పేరు కరువు చేసుకోమని నొక్కి వాక్కానించారు. స్థానిక వ్యక్తి కుంట ఆక్రమణ ఘటనపై స్పందించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మణ్ణగారి భాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల కృష్ణ ముదిరాజు మాట్లాడుతూ కుంట కట్ట కబ్జాకు పార్టీకి కానీ, మా నాయకులకు కానీ ఎలాంటి సంబంధం లేదు. కాంగ్రెస్ ఎలాంటి అక్రమాలను సహించదు అని స్పష్టం చేశారు. కుంట కట్ట పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించిన స్థానిక పాత్రికేయులకు అభినందనలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, జర్నలిస్టులు కలిసి పటాకులు కాల్చి ఈ విజయాన్ని సెలబ్రేట్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిందాబాద్, నర్సన్న జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ అక్రమంగా తొలగించిన కుంట కట్ట ను రీ స్టోర్ చేశారు. దీనితో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కి పలువురు కృతజ్ఞతలు తెలుపుతూ బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు బజారు విశ్వరాజు, కోడిప్యాక నారాయణ గుప్త, బొంది సిద్దిరాములు గౌడ్, ఎం.డి. ఉమర్, బొల్లు అజయ్, బొల్లు నాగులు, పిట్ల బాలకృష్ణ ముదిరాజు సహా అనేక మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, స్థానిక విలేకరులు పాల్గొన్నారు.

# రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు.



రాయికల్ నవంబర్ 26 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పునర్ అంకితం కావాలని తెలిపారు. మున్సిపల్ మేనేజర్ వెంకటి , కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

- జాంభవ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, నవంబర్ ,26,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 16వ వార్డు చెందిన జాంభవ గ్రూప్ సభ్యుడు నర్సి అశోక్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జాంభవ యూత్ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గజ్వేల్ సాయిలు, భూమని ప్రశాంత్, శివని ఎల్లం, డాకని బిక్షపతి, గుంద్ర రామచంద్రం ,డాకని నర్సింగరావు, చిన్నోల్ల రామచంద్రం, డాకని రమేష్, డాకని నాగరాజు, మంద శివ, వారి కుటుంబం సభ్యులు పాల్గొన్నారు

# బీసీలను వంచించిన రేవంత్ రెడ్డి: 42% బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆగ్రహం



హైదరాబాద్, నవంబర్ 26, (నగర నిజం): రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 46ను తక్షణమే రద్దు చేసి, సర్పంచ్ ఎన్నికలను వెంటనే వాయిదా వేయాలని 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి డిమాండ్ చేసింది. నేడు ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డా. విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ... కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, బీసీలకు న్యాయం చేయని వివాదాస్పద జీవోలు జారీ చేసి, న్యాయస్థానంలో ప్రభుత్వం పరువు తీసుకున్నదని సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించారు. “బీసీలను వంచించి, జీవో 46 తీసుకువచ్చి, వారిని రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారు. వెంటనే జీవో రద్దు చేసి సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేయాలి” అని హెచ్చరించారు. బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఛైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ...“రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చెప్పిన ‘ఇతన ఇస్ సెధారి, ఉత్నే భాగ్య దారి’ అన్న మాటలకు విరుద్ధంగా, రేవంత్ రెడ్డి ఏ హామీని కూడా నెరవేర్చలేదు. కామారెడ్డి డిక్లరేషన్ అమలుచేయకపోగా, బీసీ బిల్లు విషయంలో కేంద్రాన్ని ఒత్తిడికి గురిచేయాల్సిన సమయంలో ఏ చర్యలు తీసుకోలేదు” అని ఆరోపించారు. “బీసీలను చైతన్య పరచి ప్రభుత్వానికి బాసట ఇవ్వమని పిలుపునిచ్చారు. ”బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ మాట్లాడుతూ...జీవో 46ను వెంటనే రద్దు చేయాలని, సర్పంచ్ ఎన్నికలు వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లు అందరూ పదవులకు రాజీనామా చేసి ఉద్యమంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. “రేవంత్ రెడ్డి అగ్రకుల ఉగ్రవాదిలా వ్యవహరిస్తున్నారు” అని ఆరోపించారు. బీసీ పొలిటికల్ ఫ్రంట్ వైస్ ఛైర్మన్ ఎస్. దుర్గయ్య గౌడ్ మాట్లాడుతూ...“మాట నిలబెట్టుకోలేని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి అర్హుడు కాదు. బీసీలను విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అణచివేయడానికి ప్రయత్నిస్తున్నారని” తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో బైరు శేఖరు, అంబాల నారాయణ గౌడ్, ఎలికట్టే విజయకుమార్ గౌడ్, సింగం నాగేశ్వర్ గౌడ్, అవ్వారు వేణు, రాఘవేంద్ర ముదిరాజ్, వినోద్ యాదవ్, పొన్నం దేవరాజ్ గౌడ్, మమత గౌడ్, దామోదర్ గౌడ్, గడ్డమీది విజయ్ కుమార్ గౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న

- తెలంగాణ ఉద్యమకారుడు కమల్పూర్ మల్లేశం



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 26:::వికారాబాద్ జిల్లా కమల్పూర్ గ్రామానికి చెందిన మల్లేశం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు తొందరగా ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుడు కమల్పూర్ మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు.అదేవిధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు 250 గజాలు ఇళ్ల స్థలాలు ఇస్తానని, అందుకు ప్రతి ఒక్క ఉద్యమకారునికి ఇందిర్మ ఇల్లు ఇవ్వాలని, గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# భారత రాజ్యాంగమే ప్రామాణికం - పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్

- పోలీస్ అకాడమీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు
- పోలీసు సిబ్బందిలో రాజ్యాంగ స్ఫూర్తిని నింపిన అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్






(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని తెలంగాణ పోలీస్ అకాడమీ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం నాడు జరిగిన ఈ వేడుకలకు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడిన అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ (ఐపీఎస్)..... రాజ్యాంగ స్ఫూర్తిని ఇనుమడింపజేయాలని ట్రైనీ పోలీసు సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. పోలీసులు ఎంత ఉన్నత స్థితికి చేరినా అందుకు భారత రాజ్యాంగమే ప్రామాణికమని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆమె సూచించారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ అభిప్రాయపడ్డారు. ఎందరో త్యాగధనుల ఫలితంగా నేడు 76వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు స్వేచ్ఛ వాయువుల మధ్యనా నిర్వహించుకుంటున్నామని, ఇది ప్రతి ఒక్క భారతీయుడికి గర్వకారణమని అభిలాష బిస్త్ వ్యాఖ్యానించారు. ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడడమే పోలీసుల ప్రథమ కర్తవ్యం కావాలని అభిలాష బిస్త్ దిశా నిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న డీఎస్పీలతో పాటు ఇతర పోలీసు అధికారులు రాజ్యాంగాన్ని ఎప్పుడు తమ వెంట పెట్టుకోవాలని ఆమె సూచించారు. అనంతరం మాట్లాడిన అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చేతన (ఐపీఎస్).... ట్రైనీ డీఎస్పీల్లో రాజ్యాంగ స్ఫూర్తిని నింపారు. అనంతరం మాట్లాడిన అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కవిత.... రాజ్యాంగ పీఠికలోని అంశాలను చదివి పోలీసు అధికారులు అందరి చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, డిప్యూటీ డైరెక్టర్లు చేతన(ఐపీఎస్ అధికారి), మురళీధర్ (ఐపీఎస్ అధికారి), ఎస్ కవిత, కె ఆర్ కె ప్రసాద్, మధుకర్ స్వామి, శ్రీరామమూర్తి, అకాడమీ అసిస్టెంట్ డైరెక్టర్లు వెంకట్రావు, రమణ, భరత్, కే ధనుజ తదితర డీఎస్పీలతో పాటు అకాడమీ సిబ్బంది, ట్రైన్ డీఎస్పీలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో.. పంచాయతీ కార్యదర్శులకు అవగహన కార్యక్రమం

- యాలాల ఎంపీడీఓ నాగసాయి శ్రీనిజ






నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 26:తాండూర్(యాలాల) :గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో, వికారాబాద్ జిల్లా యాలాల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో నాగసాయి శ్రీనిజ గ్రామ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, తదితర సిబ్బందితో స్థానిక సంస్థల నేపథ్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 27 గురువారం నామినేషన్ దాఖలు చేయనున్న సర్పంచ్ అభ్యర్థులు క్లస్టర్ పరిధిలోని ఆయాగ్రామాల వారు నామినేషన్ చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నియమాలకు అనుగుణంగా పలు సూచనలు చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా యాలాల మండలం లో నామినేషన్ వేసేందుకు కౌంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ, ఏం ఈఓ రమేష్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యా యులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొత్తపేట్ డివిజన్ న్యూ నాగోల్ కాలనీలో అక్రమ సెల్ టవర్ నిర్మాణంపై ఉద్రిక్తత



ఎల్బినగర్, నవంబర్ 26, (నగర నిజం) కొత్తపేట్ డివిజన్, న్యూ నాగోల్ కాలనీ స్థానికుల ప్రాణాలకు ముప్పు కలిగించేలా కాలనీ మధ్యలో అక్రమంగా నిర్మాణం ప్రారంభించిన సెల్ టవర్‌పై ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాలనీ వాసులు టవర్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, పోలీసు సహకారంతో పనులు మళ్లీ ప్రారంభించారని నివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ ఉపాధ్యక్షురాలు నందికొండ గీత...కాలనీ వాసులతో కలిసి చైతన్యపురి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, సీఐ సైదులుకు అధికారిక ఫిర్యాదు అందజేశారు. జనావాసాల మధ్య అక్రమంగా టవర్ నిర్మిస్తున్న బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. నందికొండ గీత మాట్లాడుతూ, "ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడేలా అక్రమంగా టవర్ నిర్మాణం ఎలా కొనసాగుతోంది? ప్రజల అనుమతి లేకుండా, నిబంధనలు పక్కనబెట్టి జరుగుతున్న ఈ పనులను వెంటనే ఆపాల్సిందే" అని తెలిపారు. కాలనీ వాసులు కూడా తమ భద్రత దృష్ట్యా ఈ నిర్మాణాన్ని పూర్తిగా నిలిపివేయాలని కోరుతున్నారు.

# భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం : బీఎస్పీ



ఇబ్రహీంపట్నం, నవంబర్ 26 ( నగరనిజం ) : భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం అని బీఎస్పీ మున్సిపల్ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ అన్నారు. తుర్కయాంజాల్ మునిసిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఇంజాపూర్ వార్డు అధ్యక్షులు మీసాల రవికుమార్ అధ్యక్షతన భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ బీఎస్పీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ మాట్లాడుతూ... భారత దేశంలో భారత రాజ్యాంగం అమలులోకి రాకపోయి ఉంటే 90 శాతం జీవితాలు దుర్భరంగా ఉండేవని గుర్తు చేశారు. ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాలన్నీటీని పరిశీలించి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి రాజ్యాంగాన్ని అందించారని అన్నారు. సమాజంలోని కులమతాల ఆస్తీ అంతస్తులు తేడా లేకుండా విలువైన వజ్రం లాంటి ఓటు హక్కును అందించాడని గుర్తు చేశారు. తద్వారా భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతుందని అన్నారు. ఓటు విలువను, రాజ్యాంగాన్ని అర్థం చేసుకొని అధికారం వైపు పయనించాలని, అందుకు బీఎస్పీ పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బాబు, ఉపాధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి మల్లెల రఘు, కోశాధికారి రంజిత్ కుమార్, యాదగిరి, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# అవుసుల కుంటకట్ట కబ్జా మా పార్టీకి సంబంధం లేదు

- మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆదేశాల మేరకు
- స్పందించిన తూప్రాన్ కాంగ్రెస్ నాయకులు.



మెదక్ బ్యూరో : నగర నిజం: తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలో ఇటీవల కబ్జాకు గురైన అవుసుల వాని కుంట కట్టను కొందరు అక్రమార్కులు జేసీబీ తో త్రవ్వి ప్రైవేట్ వెంచర్ కు లాభాలు చేకూరే విధంగా రోడ్లు వేశారు. ఈ ఘటన పై స్థానిక తూప్రాన్ కాంగ్రెస్ నాయకులు ప్రత్యేకంగా సమావేశమై విలేకర్లతో మాట్లాడుతూ తూప్రాన్ లో జరిగే ఎలాంటి అక్రమాలకు మా పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉమన్నగారి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గజ్వేల్ పార్టీ ఇంచార్జ్ నర్సారెడ్డీ గారు కుంట కట్ట కబ్జా విషయంలో స్పందించారని తెలిపారు. కుంట కట్ట విషయంలో నర్సారెడ్డి స్వయంగా ఆర్డీవో, తహసీల్దార్, ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి కుంటకట్టను యధావిధిగా పునరుద్ధరణ చేయాలని చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పని చేస్తుందని ప్రజా ప్రభుత్వం లో ఎలాంటి కుంట కట్ట కబ్జాలకు, అక్రమాలకు తావులేదని అన్నారు. తూప్రాన్ మున్సిపల్ తాజామాజీ ఛైర్మెన్ మామిండ్ల జ్యోతి క్రిష్ణ మాట్లాడుతూ కుంట కబ్జా విషయంలో మూడు రోజులుగా స్థానిక విలేకరులు స్పందించి ప్రజలలోకి తెచ్చారని అన్నారు. కట్టను ధ్వంసం చేసి రోడ్డును వేసిన కొంతమంది అక్రమార్కులు ఈ విషయాన్ని తప్పుదోవ పట్టిస్తూ కాంగ్రెస్ పార్టీ పై బురద జల్లే ప్రయత్నం చేసారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి అక్రమాలకు చోటు లేదని సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా తీసుకొచ్చారని బఫర్ జోన్ కుంటలను, చెరువులను కాపాడే విధంగా చర్యలు ఉంటాయని అన్నారు. కుంట కబ్జాలో విషయాన్ని జర్నలిస్టులు ముందుకొచ్చి సహకరించారని అభినందిస్తున్నామని అన్నారు. గౌరవ నర్సారెడ్డి ఆదేశాల మేరకు కుంట కట్ట యధావిధిగా పునర్నిర్మాణం జరిగిందన్నారు. సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉమ్మన్న గారి భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు బజారు విశ్వరాజ్, మామిండ్ల క్రిష్ణ, కొడిప్యాక నారాయణ గుప్తా, బొంది సిద్దిరాములు గౌడ్, యం.డి ఉమర్, బొల్లు నాగులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముది



మెదక్ బ్యూరో: నగర నిజం: సంగారెడ్డి జిల్లా . పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని సూచించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని బుధవారం జిల్లా కలెక్టర్లు, సీ.పీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ పి ప్రావీణ్య , జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ , అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,అదనపు ఎస్పీ రఘునందన్ రావు లు వీ.సీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా గల గ్రామ పంచాయతీలకు మూడు విడతలలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేయడంజరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా గల గ్రామ పంచాయతీలకు మూడు విడతలలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని గుర్తు చేశారు. డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు.అనంతరం పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ ని బుధవారం నోడల్ అధికారులు ఎంపిడిఓ లు తాహసిల్దార్లు తో సంగారెడ్డి కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడారు ... గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.00 గంటల వరకు విడుదల చేయాలని సూచించారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు . సమయపాలన పాటించని పక్షంలో చర్యలు తప్పవన్నారు . పంచాయతీ ఎన్నికల భాగంగా మొదటి దశ నామినేషన్ జిల్లాలో మొత్తం 7 మండలాల్లోని 136 గ్రామ పంచాయతీలకు గాను మొదటి దశ నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో, ప్రతీ గ్రామ పంచాయతీకి సంబంధించిన రిజర్వేషన్లు, పోలింగ్ కేంద్రాల జియో-లోకేషన్ వివరాలు, ఇతర డేటాలను వెంటనే టి-పోల్ వెబ్‌సైట్ మరియు యాప్‌లో అప్లోడ్ చేయాలని ప్రత్యేకంగా ఆదేశించారు. ఎన్నికల సమాచారాన్ని నిరంతరం, ఆలస్యం లేకుండా అప్‌డేట్ చేయడం ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ ,అదనపుఎస్పి రఘునందనరావు ,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,జెడ్పి సీఈఓ జానకి రెడ్డి ,సంబంధిత నోడల్ అధికకారులు ,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు .

# ఘనంగా 76 వ రాజ్యాంగ దినోత్సవం



రంగారెడ్డి జిల్లా కోర్టు, 26 నవంబర్ 2025 (నగర నిజం) :రంగారెడ్డి జిల్లా కోర్టులో 76 వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఏ. కర్ణకుమార్ రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి హాజరై రాజ్యాంగ పరిరక్షణ బాధ్యతపై మాట్లాడారు. న్యాయ వ్యవస్థ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు అవసరమని పేర్కొన్నారు.ఈ వేడుకకు మూడవ, నాలుగోవ అదనపు జిల్లా న్యాయమూర్తులు వై. సత్యేంద్ర, కే. జయరాం రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి జి. శ్రీనివాస్ హక్కుల రక్షణలో రాజ్యాంగం కీలకమని వివరించారు. రంగారెడ్డి జిల్లా కోర్ట్ బార్ ఆసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భాశెట్టి కార్తీక్ తోపాటు పోక్సో కోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొడ్డు బిక్షపతి గౌడ్ సభలో ఉపన్యసించారు.కోర్టు సిబ్బంది న్యాయవాదులు పాల్గొన్న ఈ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ స్వీకారం నిర్వహించారు. జాతీయ న్యాయ వ్యవస్థలో పారదర్శకత పెంపు లక్ష్యంగా పలు అంశాలపై చర్చ సాగింది. జనహితమే ధ్యేయమని నిర్వాహకులు తెలియజేశారు.

# సంవిధాన్ దివస్ - ఐసిఏఆర్ఏ-క్రిడాలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




హైదరాబాద్, 26 నవంబర్, (నగర నిజం) :భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ ఆమోదించిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవం లేదా సంవిధాన్ దివస్‌గా జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ఐసిఏఆర్ఏ–సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైల్యాండ్ అగ్రికల్చర్ (ఐసిఏఆర్ఏ–క్రిడా)లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.సంస్థ ప్రధాన భవనంలో కార్యక్రమం ప్రారంభమై ప్రవేశిక చదవడం, వాక్ థాన్, రాజ్యాంగ ప్రజాస్వామ్యంపై ఆన్‌లైన్ క్విజ్ వంటి కార్యకలాపాలు నిర్వహించారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి సాను సిబ్బందికి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించి దినోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో కీలక భాగంగా రాజ్యాంగ ప్రవేశికను సమిష్టిగా చదవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం వంటి ప్రజాస్వామ్య సూత్రాలను సిబ్బంది పఠనం ద్వారా ప్రతిధ్వనింపజేశారు. వివిధ విభాగాల ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొనగా ఆన్‌లైన్ క్విజ్‌లో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ ధ్రువపత్రాలు అందజేశారు. సంవిధాన్ దివస్ ప్రాముఖ్యతను తెలియజేసే నడకలో సిబ్బంది చురుకైన పాత్ర పోషించారు.పౌర హక్కుల రక్షణ, దేశ నిర్మాణంలో బాధ్యతలు, రాజ్యాంగ విలువల పరిరక్షణ పై కార్యక్రమం దృష్టిపెట్టింది. వ్యక్తిగత ప్రవర్తన నుంచి సంస్థాగత విధివిధానాల వరకు రాజ్యాంగ ఆత్మస్ఫూర్తిని నిలబెట్టుకుంటామని సంకల్పంతో సంవిధాన్ దివస్ కార్యక్రమం ముగిసింది.




# 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ -జగ్జీవన్ రామ్ విగ్రహాలకు నివాళులు-





లాలాపేట్–శాంతినగర్, 27 నవంబర్, (నగర నిజం) :76వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక లాలాపేట్ శాంతినగర్ ప్రాంతాల్లో మహనీయులైన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు సమర్పిస్తూ ఘనంగా నివాళి అర్పించారు. భారతదేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన ఘనత విశ్వరత్న బోధిసత్వ ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్‌కి దక్కుతుందని ఈ సందర్భంలో పలువురు అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిది కాగా దళిత బహుజన ఐక్యత మరింత బలపడాలని పిలుపు వచ్చింది.ఈ కార్యక్రమంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ నగర కార్యదర్శి కుమార్ షాను, సమంత సైనిక్ దళ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జై భీమ్ రామచందర్, తార్నాక యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మున్నా అనిరుద్, ఆర్యనగర్ యూత్ అసోసియేషన్ నాయకులు చిలుక హేమంత్ చిన్న, మాచర్ల అరవింద్, వినోద్ నగర్ యూత్ అసోసియేషన్ నాయకులు బొట్ల నరేష్, సిబిఎన్ నగర్ యూత్ నాయకులు అశోక్, వేణు, సికింద్రాబాద్ మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిషోర్ యాదవ్, విశాల్ మాల మహానాడు తార్నాక మాల మహానాడు అధ్యక్షులు మహేష్, నవీన్, శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 5కే.రన్ పోస్టర్ ఆవిష్కరణ




మినిస్టర్ క్వార్టర్స్, నవంబర్ 27, (నగర నిజం) :తాత్కాలిక ఆనందం కోసం మాదకద్రవ్యాలకు బానిసలవుతూ జీవితాలు చీకటిలో మునిగిపోతున్న యువతలో అవగాహన పెంచేందుకు తెలంగాణ విద్య సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 5 న నెక్లెస్ రోడ్డు వద్ద 5కే రన్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో 5కే రన్ పోస్టర్ ఆవిష్కరణను ఎస్సీ ట్రైబల్ డెవలప్మెంట్ మంత్రి అడ్డలూరి లక్ష్మణ్ కుమార్ మినిస్టర్ క్వార్టర్స్ లో చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యతతో తారక్ గౌడ్ మిత్రబృందం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని అన్నారు. యువత మాదకద్రవ్యాల బారినపడకుండా ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం అందరి కర్తవ్యమని హితవు పలికారు. విద్యార్థులంతా 5కే రన్ లో పాల్గొని మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా బలమైన సందేశం ఇవ్వాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో తెలంగాణ విద్య సమితి అధ్యక్షులు పెండెం తారక్ గౌడ్, మేడ్చల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్, అందె రవి మాదిగ, ఓసీ జేఏసీ కన్వీనర్ శ్యామ్ రెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా 'శ్రీ వారాహి డ్రై ఫ్రూట్స్' షాప్ ప్రారంభం





బి.యన్.రెడ్డి నగర్, 26 నవంబర్ 2025, (నగర నిజం): రోడ్ నంబర్ 6, వినాయక హిల్స్, తిరుమల నగర్, సిరిపురం, అల్మాస్ గూడ బి.యన్.రెడ్డి నగర్ సమీపంలో ఆద్యంతం సందడిగా 'శ్రీ వారాహి డ్రై ఫ్రూట్స్' షాప్ ప్రారంభమైంది. ఆరోగ్యకర ఆహారం కోరుకునే వాసులకు ఈ కొత్త దిగుమతి కేంద్రం మరింత అనుకూలంగా నిలవనుంది.డ్రైఫ్రూట్స్ రంగంలో నాణ్యతను ముందుగానే లక్ష్యంగా పెట్టుకుని ఈ షాప్ ఏర్పాటు చేశామని నిర్వాహకులు వెల్లడించారు. 'శ్రీ వారాహి డ్రై ఫ్రూట్స్'లో అక్రోట్లు, బాదం, పిస్తా, జీడిపప్పు, ప్రీమియం నట్స్, సీడ్స్, ఆర్గానిక్ బెర్రీస్, ఖర్జూర రకాలతో పాటు 100కుపైగా హెల్త్ స్నాక్స్ అందుబాటులో ఉన్నాయి. అన్ని ఉత్పత్తులు నాణ్యతతోనే అందిస్తున్నామని యజమాని జి.శివకుమార్ మాధవి స్పష్టం చేశారు.ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు, తగ్గింపులు ఉండటంతో తొలి రోజే ప్రజల రద్దీ అధికంగా కనిపించింది. షాప్ లోపలి వాతావరణం పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండి కొనుగోలుదారులకు అనుకూలంగా రూపుదిద్దుకుంది. సమీప నివాస ప్రాంతాలకు సులభంగా చేరుకునే రీతిలో ఉండడం వినియోగదారులకు మరింత ప్రయోజనకరంగా ఉందని స్థానికులు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బియన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్, వనస్థలిపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్ పాల్గొన్నారు. పలు పార్టీల నాయకులు ఆనంద్ రాజ్, శ్రీధర్, హేమలయ్య, కె. శేఖర్ తో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానికులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.స్థానిక వ్యాపారానికి కొత్త ఊపు అందిస్తూ, ఆరోగ్య జీవన ప్రమాణాలను ప్రోత్సహించే కేంద్రంగా 'శ్రీ వారాహి డ్రై ఫ్రూట్స్' నిలుస్తుందని వ్యాపార వర్గాలు అభిప్రాయపడ్డాయి.








NN
NEWS
నగరనిజం